PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక 223 | పేజీలు : 8 | వెల రూ.5 | ఆదివారం 06.09.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated to All Districts of Telangana and Andhra Pradesh




WANTED REPORTERS

## పాలు లేకుండానే పన్నీర్

- హైదరాబాద్ డెయిరీలపై టీజీ సేఫ్ కొరడా
- రసాయనాలతో పనీర్ తయారీ.. 14 యూనిట్లలో తనిఖీలు
- టన్ను పామాయిల్, 475 కిలోల గ్లిజరాల్ మోనోస్టియరేట్ స్వాధీనం
- మూడు డెయిరీల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు సస్పెన్షన్

2లో




నకిరేకల్ సభకు

## అన్న డుమ్మా.. తమ్ముడు దోస్తీ

- రేవంత్ నకిరేకల్ పర్యటనలో ఆసక్తికర పరిణామం
- వేదికపైకి రాకుండానే హెలికాప్టర్‌లో వెళ్లిపోయిన మంత్రి

2లో



మా అమ్మ ఏం తప్పు చేసిందని

## ఇంత అవమానించారు ?

కన్నీళ్లు పెట్టుకున్న కొండా సుష్మిత

రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు

2లో




## ఎస్ఐఆర్ గడువు పొడిగించండి

- సీఈసీకి సీఈఓ సుదర్శన్‌రెడ్డి లేఖ..
- మూడు వారాలు పొడిగించాలని విజ్ఞప్తి



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు:
తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) గడువును పొడిగించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి లేఖ రాశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దాఖలు గడువు ఈ నెల 16తో ముగియనున్న నేపథ్యంలో మరో మూడు వారాలు గడువు పొడిగించాలని ఆయన కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అదనపు సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 47.79 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు సుదర్శన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నోటీసుల్లో సూచించిన సమయంలో 32.39 లక్షల మంది ఓటర్లు విచారణకు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఇప్పటివరకు 5,74,504 మంది ఓటర్లకు సంబంధించిన విచారణ ప్రక్రియ పూర్తయిందని వివరించారు. ఓటర్ల వివరాల పరిశీలన, నోటీసులపై విచారణ, అవసరమైన పత్రాల ధ్రువీకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాల్సి ఉండటంతో గడువు పొడిగింపు అవసరమని రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు సెప్టెంబర్ 16 వరకు గడువు ఉంది.




## పాలిటెక్నిక్ భూములపై రేవంత్ కన్ను

- జీవో 97పై కాంగ్రెస్ సర్కార్‌ను అసెంబ్లీలో ఎండగడతం!
- జీవో 97 రద్దు చేసే వరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా బీఆర్ఎస్
- అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కేటీఆర్

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మార్చే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. జీవో 97 వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని అసెంబ్లీ వేదికగా బయటపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని




వేములవాడ – ప్రభాత సూర్యుడు:
అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కేటీఆర్ భేటీ అయి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీవో 97 కారణంగా తమ విద్య, భవిష్యత్ అవకాశాలపై నెలకొన్న అనిశ్చితిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఆందోళనలను విన్న కేటీఆర్.. వారి పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలపై ప్రభుత్వానికి ఎందుకు ఇంత ఆసక్తి అని ప్రశ్నించారు. పాలిటెక్నిక్ కళాశాలల విలువైన భూములు, ఆస్తులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కన్నేసిందని కేటీఆర్ ఆరోపించారు. కళాశాలలను లేబర్ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేలా తీసుకొచ్చిన జీవో 97 వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని ప్రజల ముందు పెడతామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను పణంగా పెట్టి పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం వద్దని, సాంకేతిక విద్యను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలకు స్పష్టమైన మార్గం ఉండాలని కేటీఆర్ అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల్లో నెలకొన్న సందేహాలకు ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

జీవో 97ను రద్దు చేసే వరకు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలకు పరిష్కారం లభించే వరకు బీఆర్ఎస్ వారి వెంట ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో జీవో 97 అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ప్లేటు ఫిరాయించిన

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డిని నేనెప్పుడూ దూషించలేదు

ఒకటి, రెండు అంశాల్లోనే విభేదించా



మునుగోడు – ప్రభాత సూర్యుడు:
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన వైఖరిలో మార్పు చూపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని తాను ఎప్పుడూ దూషించలేదని, ఒకటి, రెండు అంశాల్లో మాత్రమే విభేదించానని పేర్కొన్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. తన నియోజకవర్గానికి కొడంగల్, మధిర స్థాయిలో నిధులు వచ్చాయని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.2 వేల కోట్ల నిధులు వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించే సభకు వేలాది మంది కార్యకర్తలతో హాజరవుతానని చెప్పారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కూడా రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవుల విషయంలో తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానానిదేనని స్పష్టం చేశారు. ఇటీవల మంత్రివర్గ విస్తరణపై తన పేరును ఆశావహుల్లో ప్రముఖంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



## వివక్ష లేకుండా సంక్షేమ పథకాల అమలు

- పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగుల కోసమే ప్రజా పాలన: సీఎం రేవంత్‌రెడ్డి
- నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి ప్రారంభం

నకిరేకల్ – ప్రభాత సూర్యుడు:
రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన పేదలు, రైతులు, మహిళలు,నిరుద్యోగుల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల నూతన ప్రాంతీయ ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నకిరేకల్ రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో నిర్వహించిన వెయ్యి రోజుల ప్రజా పాలన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. కొత్త



ఆసుపత్రిలో అత్యవసర వైద్యం, ట్రామా కేర్ తదితర సేవలు అందుబాటులోకి రానున్నాయి.

### రైతు సంక్షేమానికి పెద్దపీట

రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, సన్న వడ్లకు బోనస్ వంటి కార్యక్రమాలను సీఎం వివరించారు.

2లో

రాజకీయాలకు స్పీకర్

## అయ్యన్నపాత్రుడు గుడ్‌బై

ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయను

ప్రశాంత జీవితం గడుపుతా

నర్సీపట్నం – ప్రభాత సూర్యుడు:
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు క్రియాశీల రాజకీయాలకు వీడ్కోలు పలికారు. తన పుట్టినరోజు సందర్భంగా సొంత నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. భవిష్యత్‌లో ఎలాంటి ప్రత్యక్ష ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు. తన వయస్సు 70 ఏళ్లకు చేరుకుందని, ఈ దశలో నిరంతరం ప్రజల్లో తిరగడం, రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కోవడం శారీరకంగా సాధ్యం కాదని అయ్యన్నపాత్రుడు తెలిపారు. జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని, ఇకపై ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ



2లో

